నందారంలో సాగు చేస్తున్న పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

నందారంలో పంటల పరిశీలన

అక్కన్నపేట, జనవరి 16: మండలంలోని నందారంలో పంటలను మంగళవారం క్షేత్ర స్థాయిలో జిల్లా వ్యవసాయాధికారి శివప్ర సాద్ పరిశీలించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడి పంటల సాగు వివరా లను అడిగి తెలుసుకున్నారు. రైతులు తప్ప కుండా సాగు చేస్తున్న పంటల వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్ర మంలో ఏవో నాగరాజు, ఏఈవో తదితరులు పాల్గొన్నారు.

అలరించిన 'కొత్తకొండ' నృత్యాలు

అక్కన్నపేట : జాతరకు వెళ్లే ముందు గ్రామంలో నృత్యం చేస్తున్న కొత్తకొండ

అక్కన్నపేట, జనవరి 16: ప్రతి ఏటా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని జనగామ గ్రామస్తులు హను మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామిని దర్శించుకునేం దుకు 50 ఎడ్లబండ్లలో జాతరకు తరలివె ళ్తారు. అయితే గ్రామానికి చెందిన కాసర్ల కొత్త కొండ ఎడ్లబండ్ల ముందు ఖడ్గాలు వేసు కుంటూ గ్రామంలోని వీధుల గుండా వెళ్తుం టే భక్తులు ముడుపులు చెల్లిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. కొత్తకొండ నృత్యాలు అలరిం చాయి. ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించి విజేత లకు బహుమతులు అందజేశారు. కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ కత్తుల మానస, ఎంపీటీసీ వొద్దిరాల కవిత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసర్ల అశోక్‌బాబు, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గిడి అయిలయ్య, యువ కులు, మహిళలు పాల్గొన్నారు.

అనంతపద్మనాభస్వామి జాతర

ములుగు, జనవరి 16 : మండల పరిధి లోని క్షీరసాగర్‌లో అనంతపద్మనాభస్వామి జాతరను మంగళవారం వైభవంగా నిర్వహిం చారు. పరిసర గ్రామాల ప్రజలతో పాటు రాజ కీయ ప్రముఖులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తు లతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. సాయంత్రం నిర్వహించిన కళాకారుల ఆట పాటలు ఆకట్టుకున్నాయి.

జాతరకు భారీగా తరలివచ్చిన పరిసర గ్రామాల ప్రజలు

వ్యక్తులపై దాడి.. కేసు నమోదు

గజ్వేల్‌అర్బన్, జనవరి16: ద్విచక్రవాహ నంపై వెళ్తున్న వారిపై దాడికి పాల్పడ ఘటన మండల పరిధిలో జరిగింది. గజ్వేల్ క్రైం సీఐ రంగకృష్ణ తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గజ్వేల్ మండలం బెజుగామ గ్రామానికి చెందిన పుల్ల అయిలయ్య, అతడి భార్య బాగవ్వకు వరుసకు తమ్ముడైన చెట్కూరి నాగయ్య, లక్ష్మికి బెజుగామలోని వ్యవసాయ భూమి వద్ద దారి విషయంలో తగాదాలు వచ్చాయి. ఈ విషయమై అయి లయ్య గజ్వేల్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఇరు కుటుంబాలను మంగళవారం పీఎస్‌కు పిలిపించారు. పోలీసులు మందలించి ఇరు కుటుంబాలను పంపించారు. కాగా బెజు గామ గ్రామానికి తిరిగి ద్విచక్రవాహనంపై వెళ్తున్న పుల్ల అయిలయ్య, భార్య బాగవ్వ లను వారి వెనుక వస్తున్న వస్తున్న పుల్ల మల్లయ్య, పుల్ల బాబు కర్రలతో దాడి చేశారు. దీంతో తీవ్రగాయాలయ్యాయి. అయిలయ్య, బాగవ్వలను గుర్తించి స్థానికులు 108కి సమా చారం ఇవ్వగా సిబ్బంది దవాఖానకు తరలిం చారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నట్లు సీఐ తెలిపారు.

వైభవంగా బండ మల్లన్న జాతర



బండ మల్లన్న జాతరకు పోటెత్తిన ప్రజలు

- జాతరకు పోటెత్తిన భక్తజనం
- మల్లికార్జునస్వామిని దర్శించుకున్న భక్తులు
- ప్రత్యేక పూజలు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జన వరి 16 : సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని అక్బర్‌పేట-భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి-జంగపల్లి గ్రామాల శివారులోని బండ మల్లన్న గుట్ట పై సోమ వారం మల్లికార్జునస్వామి జాతర వైభవంగా సాగింది. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ యువత విభాగం రాష్ట్ర నాయకుడు సోలిపేట సతీశ్‌రెడ్డితో కలిసి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మల్లికా ర్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.మిరుదొడ్డి, దౌల్తాబాద్, తొగుట, చేగుంట మండలాల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ఉదయం నుంచే ఆలయ పరిసర ప్రాంతాల్లో తల స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి మల్లికార్జు నస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించు కున్నారు. సాయంత్రం వీరారెడ్డిపల్లి, జంగ పల్లి, అల్మాజీపూర్, దౌల్తాబాద్ మండలం లోని గాజులపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు బోనాల బండ్లు, కాడెడ్లను అందంగా అలంక రించారు. గ్రామాల్లో డప్పుచప్పుళ్లు, పోతరా జుల విన్యాసాల మధ్య బండ్లపై మల్లికార్జున స్వామి ఆలయం చుట్టూ ఐదు సార్లు ప్రదక్షి ణలు చేశారు. జాతర సందర్భంగా బండ మల్ల న్నగుట్ట పై మిఠాయి తిను బండారాలు, వివిధ రకాల దుకాణ సముదాయాలు వెలిశాయి. జాతరలో ఒగ్గు కళాకారుల పాటలు ఆకట్టుకు న్నాయి. ఎమ్మెల్యే వెంట సర్పంచ్‌లు వెంకట్ రెడ్డి, కంచం యాదగిరి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాలమల్లేశంగౌడ్, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, పార్టీ జిల్లా నాయకుడు పంజాల శ్రీనివాస్ గౌడ్, మండల సీనియర్ నాయకులు లింగాల వెంక ట్‌రెడ్డి పాల్గొన్నారు.



మల్లికార్జునస్వామిని దర్శించుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

పేదల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఏకానందం

చేర్యాల, జనవరి 16 : పేదల సంక్షేమమే బీఆర్ఎస్ అధినేత కేసీ ఆర్ ధ్యేయమని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఉల్లెంగల సేవా ట్రస్ట్ చైర్మన్ ఉల్లెంగల ఏకానందం అన్నారు. మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన కల్యాణం పరశురాములు, కాశేగుడిసెల గ్రామానికి చెందిన మహ్మద్ సాహేబెల్లి ఆరోగ్య సమస్యలతో ఇటీవల మృతి చెందారు. మంగళవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏకానందం ఒకో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థికసహాయం అందజేశారు.కార్యక్రమంలో సర్పంచ్ షేక్ సమీర్, ఏఎంసీ డైరెక్టర్ తాటికొండ సదానందం, రజక నియోజకవర్గ ఇన్‌చార్జి పొరండ్ల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు కల్వాల రాజిరెడ్డి, శనిగరం లక్ష్మణ్, కొంక వెంకటేశ్వర్లు, తాటికొండ సుభాశ్, శనిగరం శ్రీనివాస్ పాల్గొన్నారు.

తిరువాభరణాల శోభాయాత్ర

హుస్నాబాద్ టౌన్, జనవరి 16 : మకర జ్యోతి దర్శనాన్ని పురస్కరించుకుని హుస్నా బాద్‌లో సోమవారం తిరువాభరణాల శోభాయాత్ర వైభవంగా జరిగింది. స్థానిక మరకత శివాలయం నుంచి ప్రారంభమైన యాత్ర అయ్యప్పస్వామి ఆలయం వరకు సాగింది. అనంతరం ఆలయంలో అయ్యప్ప స్వామికి అభరణాలను అలంకరించి అభి షేకం, పూజలు నిర్వహించారు. కార్యక్ర మంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితా వెంకన్న, ఆలయకమిటీ అధ్యక్షుడు ఆకుల వెంకట్, అయ్యప్పస్వాములు రమణ, నరేం దర్, సంపత్, నాగభూషణం, శ్రీధర్, భాస్కర్, స్వామి పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

హుస్నాబాద్ రూరల్, జనవరి 16 : మండలంలోని పొట్లపల్లి గ్రామంలోని మల్లి కార్జునస్వామి బ్రహోత్మవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాలకు హుస్నాబాద్ మండలం నుంచే కాకుండా చుట్టుపక్కల మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వా హకులు ఏర్పాట్లు చేశారు. సోమవారం ఆల యంలో అభిషేకాలు, దిష్టికుంభం, వీరభద్ర స్వామి, భద్రకాళి పూజ నిర్వహించారు. భక్తులు బోనాలు సమర్పించి, పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఎడ్లబండ్లను అందంగా అలంకరించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. మంగళవారం తెల్లవా రుజామున నిర్వహించిన అగ్నిగుండాల్లో నడిచి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

నేటి నుంచి 22 వరకు పీజీ సప్లిమెంటరీ

సిద్దిపేట టౌన్, జనవరి 16 : డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బుధ వారం నుంచి పీజీ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమవుతున్నాయని కళాశాల రీజి నల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ మధుసూదన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ రెండో సంవత్సరం పరీక్షలు 17 నుంచి 22 వరకు, ప్రథమ సంవత్సరం పరీక్షలు ఈ నెల 27 నుంచి మార్చి 1 వరకు నిర్వహిస్తామని చెప్పారు. మధ్యా హ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కళాశాల ప్రాంగణంలో పరీ క్షలు జరుగుతాయని చెప్పారు. విద్యార్థులు ఆన్‌లైన్, మీసేవ కేంద్రాల ద్వారా హాల్ టికె ట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ

చేర్యాల, జనవరి 16 : మండలంలోని చుంచనకోటలో ఉల్లెంగల సేవా ట్రస్ట్ ఆధ్వ ర్యంలో ప్రారంభించిన క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ఉల్లెంగల సేవా ట్రస్ట్ డైరెక్టర్ ఉల్లెంగల నవీన్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన జట్లకు బహుమతులు అందజేశారు. కార్య క్రమంలో నాయకులు పాల్గొన్నారు.

సుందరీకరణ పేరిట నిధులు కాజేసే యత్నం



చేర్యాల పెద్దచెరువును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

చేర్యాల, జనవరి 16 : పట్టణంలోని పెద్ద చెరువు సుందరీకరణ పేరిట నిధులను కాజేం దుకు అధికార పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి యత్నిస్తున్నా రని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మ ల్లారెడ్డి ఆరోపించారు. చేర్యాలలోని పెద్ద చెరువు కట్టను మంగళవారం సీపీఎం నాయ కుల బృందం పరిశీలించింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు కట్ట పర్యటనకు కాంగ్రెస్ నేత వెళ్తే చేర్యాల తహసీ ల్దార్ ఎందుకు వెళ్లారని, ఆయనపై సంబంధి తశాఖ అధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో నాయకులు రాళ్లబండి శశిధర్, సత్తి రెడ్డి, వెంకట్‌మావో, ప్రశాంత్, శ్రీహరి, శోభ, ఇస్తారి, నర్సిరెడ్డి, ప్రవీణ్ ఉన్నారు.

కారు బోల్తా.. వృద్ధురాలి మృతి

అక్కన్నపేట, జనవరి 16: కల్వర్టును కారు ఢీకొట్టడంతో వృద్ధురాలు మృతి చెం దింది. అక్కన్నపేట ఎస్సై తాండ్ర వివేక్ తెలి పిన వివరాల ప్రకారం...ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన శిక రేవతి, గర్నెపూడి అభేదజ్ఞ, కమలమ్మ కలిసి (ఏపీ 15బీఎన్ 3357 నంబర్) కారులో కరీంనగర్‌కు వ స్తుండగా సోమవారం రాత్రి అక్కన్నపేట శివారులో అదుపు తప్పి కల్వర్టును ఢీ కొ ట్టింది. ఈ ఘటనలో గుజ్జర్లపూడి కమలమ్మ (84) మృతి చెందగా మరో ఇద్దరికి గాయా లయ్యాయి. 108 ద్వారా గాయపడిన ఇద్ద రిని హుస్నాబాద్ ప్రభుత్వ దవాఖానకు తర లించారు. మృతురాలి బంధువు శిక రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

కుక్కల దాడిలో గొర్రెలు మృత్యువాత

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి16: కుక్కల దాడిలో గొర్రెలు మృత్యువాత పడిన ఘటన మద్దూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మద్దూరు గ్రామానికి చెందిన నంగి కొమురయ్య అనే గొర్రెల కాపరి ఎప్పటి మాదిరిగానే సోమవారం సాయంత్రం గొర్రెల దొడ్డిలో మందనుతోలి వెళ్లాడు. రాత్రి గొర్రెల దొడ్డిలోకి కుక్కలు చొరబడి మందపై దాడి చేశాయి. ఈ ఘటనలో సుమారు 20 మృతి చెందగా మరో 10 గొర్రెలను కుక్కలు గాయపర్చాయి. ప్రభు త్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు.

నేడు దుబ్బాకలో ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి పర్యటన

దుబ్బాక, జనవరి16: దుబ్బాక మండ లంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్ర మాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పాల్గొం టారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీని వాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. మండలంలోని వెంకటగిరితండా, శిలాజీనగర్, అచ్చుమాయిపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభిస్తా రని తెలిపారు.

కృతజ్ఞత సభకు తరలిరావాలి

కొండపాక, జనవరి 16 : గజ్వేల్ పట్ట ణంలోని శోభ గార్డెన్‌లో రేపు(గురువారం) జరిగే బీఆర్ఎస్ కృతజ్ఞత సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 10 గంట లకు జరిగే సభకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు హాజరుకానున్నారన్నారు.

కృతజ్ఞతసభను విజయవంతం చేయాలి

వర్గల్, జనవరి16 : గజ్వేల్‌లో ఈనెల 18న జరిగే బీఆర్ఎస్ కృతజ్ఞతసభను విజ యవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి ఒక ప్రకట నలో తెలిపారు. ఉదయం 10 గంటలకు వర్గల్ అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీగా గజ్వేల్‌లో జరిగే పార్టీ సమావేశానికి పార్టీ శ్రేణులు తరలిరవాలని కోరారు.

గజ్వేల్ పట్టణంలో..

గజ్వేల్‌అర్బన్, జనవరి16: గజ్వేల్ పట్ట ణంలోని శోభగార్డెన్స్‌లో ఈనెల 18వ తేదీన బీఆర్ఎస్ కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు బెండ మధు, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా తెలిపారు. ఈ సభకు మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజ రవుతారన్నారు.

గుండెపోటుతో తండ్రి మృతి
తలకొరివి పెట్టిన కుమార్తె

రాయపోల్,జనవరి 16: గుండెపోటుతో తండ్రి మృతి చెందగా కుమార్తె తలకొరివి పెట్టింది. ఈ ఘటన రాయపోల్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన కుంట అనిల్‌కు భార్య జ్యోతి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గ్రామంలో ఉపాధి లేక కొల్తూర్ గ్రామానికి వలస వెళ్లి అక్కడ కంపెనీలో పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆది వారం అనిల్‌కు గుండెపోటు రావడంతో అ క్కడికక్కడే కుప్పకూలి చనిపోగా, సోమ వారం అంత్యక్రియలు నిర్వహించారు. అని ల్ పెద్ద కుమార్తె తలకొరివి పెట్టడంతో పండు గపూట గ్రామంలో విషాదం నెలకొంది.

లేగ దూడకు నామకరణం



లేగ దూడకు నామకరణం చేస్తున్న టీటీడీ బోర్డు మాజీ మెంబర్, మహిళలు

హుస్నాబాద్‌రూరల్, జనవరి 16: మండలంలోని పందిల్లలోని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వాసవీ నిత్యాన్నదాన సత్రంలో టీటీడీ బోర్డు మాజీ మెంబర్ మురంశెట్టి రాములు ఆధ్వర్యంలో మంగళవారం లేగ దూడకు నామకరణ మహోత్సవం నిర్వహిం చారు. మహిళలు లేగ దూడను ఊయ్యా లలో వేసి చీర, సారె సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లేగదూడకు నందీశ్వరుడిగా నామకరణం చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిద్దిపేట టౌన్,జనవరి 16 : సిద్దిపేట బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్ 1,2,3,4 ఫౌండేషన్ కోర్సుకు ఉచిత శిక్షణ ఇవ్వను న్నట్లు సిద్దిపేట జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ అధికారి సరోజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ అభ్య ర్థులు ఉచిత శిక్షణ కోసం ఈనెల 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

అంబరాన్నంటిన సంబురాలు

- ఘనంగా సంక్రాంతి, కనుమ
- ఆకట్టుకున్న ముగ్గులు

జిల్లాలో సంక్రాంతి సంబురాలు అంబరాన్నంటాయి. బంధువుల రాకతో పల్లెలు, పట్టణాలు సందడిగా మారాయి. రంగురంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టారు. చిన్నారులకు భోగి పండ్లు పోశారు.సంక్రాంతి పర్వదిన సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పిండివంటలు చేసుకుని ఆస్వాదించారు. పతంగులు ఎగుర వేస్తూ చిన్నారులు, యువత ఆనందంగా గడిపారు.

- సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, జనవరి 16

హుస్నాబాద్ టౌన్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు, యువతులు

దుబ్బాక : సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటి ముందుకు బసవన్న

సిద్దిపేట టౌన్ : ముగ్గులు వేస్తున్న యువతులు

సిద్దిపేట టౌన్ : గాలిపటాలు ఎగురవేస్తున్న యువకులు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

రామాయంపేట శాఖ

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే **సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002** క్రింద **స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రామాయంపేట శాఖ**కు బకాయి 31-01-2023 నాటికి **రూ. 20,85,007.27 (ఇరవై లక్షల ఎనభై ఐదు వేల ఏడు రూపాయల ఇరవై ఏడు పైసలు మాత్రమే)** + వడ్డీ+ ఇతర చార్జీలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, సెక్యూర్డ్ క్రెడిటార్ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రామాయంపేట శాఖ** యొక్క అధీకృత అధికారిచే **లాంఛనప్రాయ స్వాధీనం** చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'', ''ఏది ఉంటే అది'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన ఇ-వేలం తేదీ: **14-02-2024**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర **రూ. 14,72,400/-** మరియు బయానా **రూ. 1,47,240/-.**

రుణగ్రహీతలు/హామీదారులు: **రుణగ్రహీత(లు) శ్రీ మూనగాల లక్ష్మీనారాయణ యొక్క న్యాయ వారసులు: రుణగ్రహీత/తనఖాదారు: 1) శ్రీమతి మొనగాల భూలక్ష్మి భర్త లేటు శ్రీ మొనగాల లక్ష్మీనారాయణ,** నివాసం: ఇం.నం. 3-57, చిత్తాపూర్ గ్రామం, దుబ్బాక మండలం, సిద్దిపేట జిల్లా-502108, **2) Ms. మొనగాల స్వాతి తండ్రి లేటు శ్రీ మొనగాల లక్ష్మీనారాయణ,** నివాసం: ఇం.నం. 3-57, చిత్తాపూర్ గ్రామం, దుబ్బాక మండలం, సిద్దిపేట జిల్లా-502108, **3) Ms. మొనగాల శృతి, తండ్రి లేటు శ్రీ మొనగాల లక్ష్మీనారాయణ,** నివాసం: ఇం.నం. 3-57, చిత్తాపూర్ గ్రామం, దుబ్బాక మండలం, సిద్దిపేట జిల్లా-502108, **4) Ms. మొనగాల ధనలక్ష్మి, తండ్రి లేటు శ్రీ మొనగాల లక్ష్మీనారాయణ,** నివాసం: ఇం.నం. 3-57, చిత్తాపూర్ గ్రామం, దుబ్బాక మండలం, సిద్దిపేట జిల్లా-502108. **హామీదారు/తనఖాదారు: శ్రీ పర్వతనేని సత్యనారాయణ రావు తండ్రి పి.విఠల్ రావు,** నివాసం: ఇం.నం. 3-6-499/A, ఫ్లాట్ నం. 202, ఇక్ష్యాల అశోక్ రెసిడెన్సీ, స్ట్రీట్ నం.7, ఇటిక్యాల సత్యనారాయణ మార్గ్, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029.

తనఖాపెట్టిన ఆస్తి వివరణ: లేటు శ్రీ మొనగారి లక్ష్మి నారాయణ తండ్రి ఎమ్. చంద్రమౌళి పేరున ఉండి 743 చదరపు గజాల విస్తీర్ణం మొత్తం భూమిలో 15 చదరపు గజాల అవిభాజ్య వాటాతో పాటు 684 చదరపు అడుగుల బిల్టప్ ఏరియాతో మెదక్ జిల్లా 502101, రామాయంపేట గ్రామం & మండలం, ఇం.నం. 16-42, సర్వేనం. 1674/A వద్ద గల భూమిలో నిర్మించిన ''SVR కంబంపాటి రెసిడెన్సీ''లోని నాల్గవ అంతస్తులో నం. 405 కలిగిన నివాస ఫ్లాట్.

ఫ్లాట్ నం. 405 సరిహద్దులు: తూర్పు: జాతీయ రహదారి రోడ్ 7, పడమర: కారిడార్ (4'3") మరియు ఫ్లాట్ నం. 403, ఉత్తరం: కారిడార్, దక్షిణం: 23 అడుగుల వెడల్పు రోడ్డు.

విస్తీర్ణం 743 చ.గజాల భూమి సరిహద్దులు: తూర్పు: జాతీయ రహదారి రోడ్ 7, పడమర: యజమానుల భూమి, ఉత్తరం: యజమానుల భూమి, దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు: తెలియవు

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా **www.unionbankofindia.co.in, http://www.ibapi.in &** సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ అనగా **www.mstcecommerce.com**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేదీ: 16-01-2024 అధీకృత అధికారి
ప్రదేశ్: సిద్దిపేట

స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30/15 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుందాం

దుబ్బాక టౌన్ : ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత, ఎంఈవో ప్రభుదాస్

దుబ్బాక టౌన్, జనవరి 16: సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం 18 వార్డు బీఆ ర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నీలకంఠ భజన మండలి భవనం వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించారు. చైర్‌పర్సన్ వనిత, మండల విద్యాధికారి ప్రభుదాస్ విజేతలకు బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో నాయ కులు గోనె మధు, కాల్వ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముగ్గులతో కళానైపుణ్యం పెరుగుతుంది..

హుస్నాబాద్‌టౌన్, జనవరి 16: ముగ్గ లతో కళానైపుణ్యం పెరుగుతుందని హుస్నా బాద్ మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెం కన్న అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో 87మిత్రమండలి,హెచ్ డీసీ కేబుల్ ఆధ్వర్యంలో మంగళవారం ము గ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజే తలకు బహుమతులు అందజేశారు. వైస్‌చైర్ పర్సన్ అయిలేని అనిత, సింగిల్‌విండోచైర్మన్ బొలిశెట్టి శివయ్య, కౌన్సిలర్లు భాగ్యారెడ్డి, రత్నమాల, శ్రీనివాస్, స్వర్ణలత, రాజు, పద్మ, సరోజన, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు తిరుపతి, హెచ్ డీసీకి చెందిన రాజిరెడ్డి, మిత్రమం డలికి చెందిన రాజమల్లయ్య, శ్రీని వాస్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం..

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 16 : మద్దూరు మండల కేంద్రంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వినాయక కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేత లకు గ్రామ సర్పంచ్ కంఠారెడ్డి జనార్దన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లేశం, నాయ కులు నర్సింహులు, మనోహర్, రాచకొండ సాయిలు, తొడ్పునూరి జగదీశ్వర్, కొరింగిజ బాలేశ్, వినాయక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అర్జున్‌పట్లలో..

అర్జున్‌పట్ల గ్రామంలో అనగోని శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పతంగుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అం దజేశారు. కార్యక్రమంలో సింగపాక కు